నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
3 | మంగళవారం 9 ఏప్రిల్ 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి ఈశ్వర్, చిత్రంలో మాజీ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్కసుమన్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పాలన

- రైతులు, ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టని ప్రభుత్వం
- ఆరు గ్యారంటీల్లో ఒక్కటైనా అమలు చేశారా?
- ప్రచార ఆర్భాటాలే తప్ప.. ప్రజలకు చేసిందేమీ లేదు
- విలేకరుల సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 8 : అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పాలన నడుస్తున్నదని, నాలుగు నెలల పాలనలో రైతాంగాన్ని అధోగతి పాలు చేసిందని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజమెత్తారు. మంచిర్యాలలోని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్కసుమన్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావులతో కలిసి ఆయన మాట్లాడారు. పంటలు ఎండిపోయి రైతులు, గిరాకీలు లేక ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 209 మంది రైతులు చనిపోతే ఎక్కడ చనిపోయారని స్వయంగా సీఎం అనడం సిగ్గుచేటన్నారు. హామీలిచ్చి అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం ఏదైనా ఉందంటే.. అది రేవంత్‌రెడ్డి ప్రభుత్వమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీడీలు కట్టిన గొల్లకుర్మలు, మత్స్యకారుల సంగతేమిటని ప్రశ్నించారు. పద్మశాలీల ఆత్మహత్యలు ఆపాలని, చేనేత కార్మికుల వృత్తిని కాపాడాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ప్రతి రోజూ తాగునీరందించామని, కానీ ఈ ప్రభుత్వానికి అలాంటి ఆలోచనే లేదన్నారు.తెలంగాణరాష్ట్రం ఏర్పాటుకాక ముందు ఏ పరిస్థితులున్నాయో.. ఇప్పుడూ అవే పరిస్థితులు దాపురించాయని మండిపడ్డారు. టెట్ పరీక్ష ఫీజు రూ. 200 ఉంటే రూ. 1000 చేశారని, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా వారి నడ్డివిరుస్తున్నారని పేర్కొన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు బంధు ఎప్పుడు వేస్తారో చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.

గ్యారెంటీలు ఏమయ్యాయి : బాల్కసుమన్

ఆరుగ్యారెంటీలు అని చెప్పి, అధికారంలోకి రాగానే ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మాజీ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ప్రజలను కోరారు. రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని ఇవ్వలేదని, బీఆర్ఎస్ హయాంలో రూ. 77వేల కోట్లు రైతుబంధు కోసం కేటాయిస్తే ఎన్నికల్లో గెలిచాక ఆ నిధులను వారికి అనుకూలమైన కాంట్రాక్టు సంస్థల జేబుల్లోకి మరల్చారని ఆరోపించారు. క్వింటాలుకు రూ. 500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు ఏవని ప్రశ్నించారు. ప్రచార ఆర్భాటాలే తప్ప.. ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పిన కాంగ్రెస్ నాయకులు రైతులను మోసం చేశారని, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ బలహీన పడిందని మాట్లాడుతున్న కాంగ్రెస్.. మరి తమ నాయకులను ఎందుకు చేర్చుకుంటుందని, వారికి టికెట్లు ఎందుకు ఇస్తున్నదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే.. మోసానికి, కుట్రలకు నిదర్శనమని చెప్పారు. ప్రజాసంక్షేమం పక్కన పెట్టి ఇతర పార్టీల నాయకులను పార్టీలో చేర్చుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టి బస్సుసర్వీసులను తగ్గించారని, ఆటో డ్రైవర్ల బతుకులను ఆగం చేశారని, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు అంతర్గత ఒప్పందం ప్రకారమే ముందుకు సాగుతున్నాయని, అందులో భాగంగానే అనేక స్థానాల్లో బలహీనమైన అభ్యర్థులను కాంగ్రెస్ బరిలోకి దింపుతున్నదని చెప్పుకొచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కొడుకు హర్ష ఖరీదైన వాచీల కొనుగోలు విషయంలో చెన్నై కస్టమ్స్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయమై స్పందించాలని డిమాండ్ చేశారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి : దివాకర్‌రావు

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యేనడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. గతేడాది పుష్కలంగా ప్రాజెక్టులు, బావులు, బోర్లలో నీరుండేదని, మేడిగడ్డ ప్రాజెక్టుకు ఉద్దేశ పూర్వకంగానే మరమ్మతులు చేపట్టలేదని, దాంతో రాష్ట్రం మొత్తం ఇబ్బందులు పడుతుందన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం ఓట్లకోసమే రామమందిరం అంటుందని, అందరికీ రాముడు దేవుడేనని, వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిని జైళ్లకు పంపే సంస్కృతిని ఆ పార్టీ తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు విజిత్‌రావు, గోగుల రవీందర్‌రెడ్డి, సందెల వెంకటేశ్, తోట తిరుపతి, అంకంన రేశ్, గాదిసత్యం, ఎర్రం తిరుపతి, శ్రీపతి వాసు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయండి

నిర్మల్ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 8 : పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘ నాయకులు విలాస్, భూక్య రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. విద్యా సంవత్సరం ముగుస్తున్నా బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కోడిగుడ్ల బిల్లులతోపాటు గౌరవ వేతనం విడుదల చేయలని కోరారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేశారు.

మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఎస్పీ సురేశ్ కుమార్

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 8 : రాష్ట్రంలో నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర మల్టీ జోన్-1 ఐజీ రంగనాథ్ అన్నారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, జిల్లా ఎస్పీ సురేశ్‌కుమార్ పాల్గొన్నారు. ఐజీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నమోదైన గంజాయి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిషేధిత మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రభాకర్‌రావు, ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, సీఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుమన్

దండేపల్లి : ఇంటింటా ప్రచారం చేస్తున్న పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి

- కారును గెలిపిస్తే బొగ్గు గని కార్మికుల ఐటీ రద్దుకు కృషి
- సింగరేణిలో 20 వేల ఉద్యోగాలిప్పించిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- దండేపల్లి, శ్రీరాంపూర్ గనులపై మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుతో కలిసి విస్తృత ప్రచారం

దండేపల్లి, ఏప్రిల్8 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం దండేపల్లి మండల కేంద్రంతో పాటు మేదరిపేట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను తరిమికొట్టాలన్నారు. పంటలు ఎండిపోయి రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా కనికరం చూపడం లేదని మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని.. పెద్దపెల్లి పార్లమెంట్ స్థానాన్ని దక్కించుకోవాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సత్యం పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ కాలనీ చౌరస్తాలోని కార్మికుని విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, నాయకులు

గెలిపిస్తే ఐటీ రద్దుకు కృషి చేస్తా

శ్రీరాంపూర్, ఏప్రిల్ 8 : సింగరేణిలో 26 ఏళ్లుగా పనిచేశానని, కార్మికుల కష్టాలు తెలుసని, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే బొగ్గు గని కార్మికుల ఐటీ రద్దుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఎస్సార్పీ-1,-3 గనులతో పాటు సోమవారం శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వద్ద మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. గనులపై కార్మికులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. మైసమ్మ ఆలయంలో పూజలు చేశారు. శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేశారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ సింగరేణిలో అనేక హక్కులు కల్పించిన కేసీఆర్‌పై కార్మికులకు ఎనలేని గౌరవం ఉందన్నారు. సింగరేణిలో 20 వేల మంది యువకులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. సింగరేణి స్థలాల్లో నివాసముంటున్న వారందరికీ కేసీఆర్ పట్టాలిచ్చారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు, టీబీజీకేఎస్ కేంద్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు పెట్టం లక్ష్మణ్, పానగంటి సత్తయ్య, పెద్దపల్లి కోటి లింగం, గోపీనాయక్, గొరిగె చేరాలు, మూరం శ్రీనివాస్, మేడం తిరుపతి, బత్తుల రాజేశం, పెండ్లి రవీందర్, పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మేరుగు పవన్, మాజీ సర్పంచులు మల్లెత్తుల రాజేంద్రపాణి, జగ్గయ్య, టీబీజీకేఎస్ నాయకులు భాస్కర్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌వికాస్, మాజీ ఎంపీటీసీ గుమ్మడి శ్రీనివాస్, వంగ తిరుపతి, జనార్దన్, గర్సె రామస్వామి, జాడి భానుచందర్, గాజం ఎల్లయ్య, బావండ్లపెల్లి నర్సయ్య, బండి తిరుపతి, రఫీక్‌ఖాన్, రవిగౌడ్, తొంగల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలు అండగా నిలవాలి

- మాజీ మంత్రి ఈశ్వర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు సుమన్
- నస్పూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఇఫ్తార్ విందు

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 8: బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అని, ముస్లింలంతా తమ పార్టీకి అండగా నిలవాలని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ కోరారు. సోమవారం సాయంత్రం నస్పూర్‌లోని పార్టీ కార్యాలయంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సర్కారులో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశామని గుర్తు చేశారు. మైనార్టీ గురుకులాలు, నిరుపేదల ముస్లిం ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కోసం షాదీముబారక్, ఇమామ్, మౌజాన్‌లకు వేతనాలు అందించామని చెప్పారు. రంజాన్ పండుగకు కానుకలు అందించామని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లింలంతా కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, ముస్లిం మతపెద్దలు మహ్మద్ ఇబ్రహీం ఖాద్రీ, మహ్మద్ ఉస్మాన్ ఖాద్రీ, నస్పూర్ జామె మజీద్ సదర్ అర్షద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్‌కుమార్, నాయకులు జాబ్రిగౌస్, రఫీక్‌ఖాన్, అబ్బు, సజ్జు, గోగుల రవీందర్‌రెడ్డి, సంపత్‌కుమార్, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేశ్ పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

'క్రోధి'కి స్వాగతం

నేడు ఉగాది

చెన్నూర్ టౌన్/కెరమెరి/మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 8 : చెట్లన్నీ చిగురించే వేళ.. పూల పరిమళాలు వెదజల్లే వేళ.. లేలేత చివుళ్లు మేసి, కోయిలమ్మలు కుహు కుహూ రాగాలు తీస్తున్న వేళ.. వచ్చేది వసంతం! ఆరు రుతువుల్లో ఇది ప్రత్యేకం! ఈ రుతువు ఆగమనంతో తెలుగు కొత్త సంవత్సరం ఉగాది ఆరంభమమవుతుంది. శోభకృత్ నామ సంవత్సరం ముగిసి.. నేటి నుంచి క్రోధి నామ సంవత్సరం మొదలవుతున్నది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజానీకం సిద్ధమైంది. సోమవారం మంచిర్యాల మార్కెట్‌లో జన సందడి కనిపించింది.